నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

గురువారం 30, జనవరి 2025 పేజీలు - 8


# మాడ్గులపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నల్గొండ జిల్లా బ్యూరో

ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె మాడుగులపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోర్టల్‌లో ఉన్న దరఖాస్తులు, రెవెన్యూ, భూములకు సంబంధించిన మాన్యువల్ ఫైళ్లను ఆమె తనిఖీ చేశారు. ధరణి పోర్టల్ లో వివిధ మాడ్యూల్స్‌లో ఉన్న దరఖాస్తులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆమె తహసీల్దార్ ను ఆదేశించారు. ఇప్పటివరకు ధరణి ద్వారా పరిష్కరించిన దరఖాస్తులు, ఫైళ్లను ఆమె పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మాడుగుల పల్లి తహసిల్దార్ ఉన్నారు.



# హత్య కేసులో ఆరుగురు నేరస్తుల అరెస్టు

## జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః జనవరి 26న పిల్లలమర్రి చెరువు కట్టపై జరిగిన హత్య కేసులో ఆరుగురు నేరస్తులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. చనిపోయిన కృష్ణకు ఇంటర్ క్యాస్ట్ వివాహం జరిగింది. అమ్మాయి కుటుంబ సభ్యులు మనసులో పెట్టుకుని పథకం ప్రకారం అమ్మాయి సోదరులైన కోట్ల నవీన్, వంశీ, వారి స్నేహితుడైన బైరు మహేష్‌తో కలిసి హత్య చేసినట్లు తెలిపారు. దీనిలో అమ్మాయి సోదరులైన కోట్ల నవీన్, వంశీ, తండ్రి సైదులు, నాయనమ్మ, స్నేహితుడైన మహేష్, సాయి చరణ్‌లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇంకా దీనిలో ఎవరైనా ఉంటే ధర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇలాంటి వాటికి ఎవ్వరూ పాల్పడవద్దన్నారు. ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాలు చేసుకుంటే పోలీసు వద్దకు రావాలని, ఎవరినుండైనా ఇబ్బంది పెట్టే వారు ఉంటే పోలీసులకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకోవడంతోపాటు, వారికి రక్షణ కల్పిస్తామని బరోసా ఇచ్చారు. ఇలాంటి చర్యల వల్ల జైలుకు వెళ్ళాల్సి వస్తుందని దాని ద్వారా జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## రాచకొండ సిపి సుధీర్ బాబు



భువనగిరి, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల పట్ల ఆటో డ్రైవర్ అప్రమత్తంగా ఉండాలని రాచకొండ కమిషనరేట్ సిపి సుధీర్ బాబు అన్నారు. రాష్ట్ర రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుదవారం ఘట్కేసర్‌లో ఏసిఇ ఇంజనీరింగ్ కాలేజీలో రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ భువనగిరి జిల్లా సభ్యులు ఆటో డ్రైవర్లు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పాల్గొని మాట్లాడుతూ డ్రైవర్లకు రోడ్డుపై జరిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరించారు.రోడ్డు ప్రమాద భద్రత బోర్డు సూచికలు, రోడ్డు ప్రమాద మూలమలుపుల సమయంలో జాగ్రత్త వహించి సూచికలు పాటిస్తూ, రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అన్నారు. ఈ బాధ్యతను సక్రమంగా పాటించి, తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదం జరిగితే వారిని ప్రథమ చికిత్స కోసం సమీపంలో ఉన్న ఆస్పత్రులకు చేర్చవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రమాదం జరిగిన చోట క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్చితే ఒక గిఫ్ట్ రూపంలో పారితోషికం చెల్లిస్తారని ఈ అవకాశమును డ్రైవర్లు గమనించి తమ సహాయ సహకారాలు ప్రమాదాలు జరిగిన వారి పై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ట్రాఫిక్ ఏసీపి ప్రభాకర్ రెడ్డి,సీఐ మధుసూదన్, ఎస్ఐ ప్రవీణ్, యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొమ్ము జగదీష్ బాబు, జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఎలవర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గూడ నర్సింగ్ రావు, జై భీమ్ స్వర్ణగిరి అధ్యక్షులు ఎస్కే నిజాం, కార్యవర్గ సభ్యులు బక్కన ఉప్పలయ్య, ఎండి సిద్ధిక్, ఎండి మోసిన్, గోపె శ్రీను, తుమ్మల ఆంజనేయులు, ఎస్కే జాంగిర్, బక్క రాములు, పాశం రాజు, సూరారం రాజేష్, శంకర్, ఎల్లయ్య బాల్ రెడ్డి, జమ్మయ్య, నరేష్ రాజు, శ్రీకాంత్ తదితర జై భీమ్ ఆటో డ్రైవర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిది ప్రజాపాలన

## డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్



నల్గొండ మేజర్‌న్యూస్ : నల్లగొండలోని రైతుధర్నా కార్యక్రమంలో కేటీఆర్ దగుల్బాజీ మాటలు మాట్లాడారని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు. బుధవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందని ధ్వజమెత్తారు. కెసిఆర్ గడీల పాలన సాగించాడని అన్నారు. ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వకుండా మోసం చేసిండని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని తండ్రి, కొడుకులు దోచుకున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చి పట్టినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో ప్రజలు, రైతుల సమస్యల కోసం ధర్నాలు చేస్తే ధర్నా చౌకాను ఎత్తివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. 10 సంవత్సరాల కాలంలో అన్ని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని, దోచుకున్నారని విమర్శించారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కేటీఆర్ నల్లగొండకు వచ్చి ప్రగల్బాలు పలుకుతున్నాడని ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్య కోసం పోరాటం చేశాడని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేశాడని అన్నారు. మంత్రులను విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందని అన్నారు. ఇటీవల గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు జగదీశ్ రెడ్డి జిల్లా అభివృద్ధికి చేసింది ఏమీ లేదని అన్నారు. బయటకు వేర్వేరుగా కనిపిస్తున్నప్పటికీ బీఆర్ఎస్-బిజెపి పార్టీలు ఒక్కటేనని పేర్కొన్నారు. ఇకనైనా కేటీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో కేటీఆర్ రైతుధర్నా ఒక డ్రామా అని అభివర్ణించారు. నల్లగొండ గడ్డ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా అధికారం పోయిన మిగతా 2లో

# లింగమంతుల జాతరకు మంత్రి ఉత్తమ్‌ను ఆహ్వానించిన జాతర కమిటీ

## - లింగమంతుల గట్టు దేవాలయ అభివృద్ధికి రూ.25 లక్షలు మంజూరు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఫిబ్రవరి 17వ తేదీన జరగనున్న లింగమంతుల గట్టు జాతరకు హజరు కావాలనిరాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డిని మంగళవారం రాత్రి గట్టు జాతర కమిటీ చైర్మన్ మద్దుల కృష్ణ,వైస్ చైర్మన్ పిన్నబోయిన రమేష్, కలకుంట్ల నాగరాజు,కమిటీ సభ్యులు కలసి ఆహ్వానించారు.ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్ లింగమంతుల దేవాలయ అభివృద్ధికి డిఎంఎఫ్‌టి నిధులు రూ.25లక్షలు మంజూరు చేయించటం పట్ల జాతర కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి వీర నాగిరెడ్డి,మాజీ సర్పంచ్ ఉస్తేల గురువారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అన్నెం శౌరెడ్డి,వైస్ చైర్మన్ ఉస్తేల శ్రీనివాసరెడ్డి, ఉస్తేల సైదిరెడ్డి,అన్నెం కృష్ణారెడ్డి, ఇమ్మానియేల్‌బాబు, కాకునూరి నర్సిరెడ్డి, చొప్పర శ్రీను, రజాక్,సైదా,ఇంద్రరావు,బాలకృష్ణ,వీరారెడ్డి, వెంకటరెడ్డి, యాదవ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : వాసవిక్లబ్, వాసవి వనితా లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో స్థానిక రాఘవేంద్ర సూపర్‌మార్కెట్ వద్ద బుధవారం అమావాస్య సందర్భంగా పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి నరసింహారావు,మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు,కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు,కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమావాస్య రోజున తమ పిత్రు దేవతల పేరున అన్నదానం నిర్వహిస్తే వారి ఆత్మ శాంతిస్తుందని దాతలకు తెలియపరచివారి స్వర్గస్తులైన వారి కుటుంబ సభ్యుల పేరుమీద అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి అమావాస్య రోజున పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో వాసవి, వనితా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పొలిశెట్టి ఝాన్సీరాణి, ప్రవళిక, కోశాధికారి కొండా లీల, సామాజిక కార్యకర్త రాము పాల్గొన్నారు.

# రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలి

## – బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 31వ తేదీన వరంగల్ పట్టణంలోని హంటర్‌రోడ్డులో గల సంతోషిమాత దేవాలయం సమీపంలో ఉన్న ఐరన్ అండ్ సిమెంట్ సిండికేట్ కార్యాలయంలో జరగ నున్న బీసీ హక్కుల సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ హక్కుల సాధన కొరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న బీసీ సంఘాలన్నీ ఐక్యమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమాలు ఊపందుకుంటున్నాయి అన్నారు. బీసీల మధ్య ఐక్యతసఖ్యత ఏర్పడటం హర్షించదగ్గ పరిణాము అన్నారు. ఈ నెల 31న జరిగే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్‌తో పాటు విద్యా, వైద్య, ఉద్యోగ, ఉపాధి ఉద్యోగుల రిజర్వేషన్లు అన్ని కూడా దామాషా పద్దతిలో ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారమే కేటాయింపులు జరగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టనున్న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో కూగా 92శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి కొరకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు యల్లావుల రమేష్, జక్కుల శ్రీనివాస్, జక్కుల రమణ పాల్గొన్నారు.

# నూతన వేతన అగ్రిమెంట్‌ను వెంటనే అమలు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ వారు పార్‌బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ నూతన వేతన అగ్రిమెంట్‌ను వెంటనే అమలు చేయాలని ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్యగౌడ్ కోరారు. బుధవారం ఐఎన్‌టియూసి అనుబంధ పార్ బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం యూనియన్ అధ్యక్షుడు సలిగంటి జానయ్య అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా గురవయ్యగౌడ్ మాట్లాడుతూ రైస్‌మిల్ డ్రైవర్స్



నూతన వేతన అగ్రిమెంట్ అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. 8 గంటల పనివిధానం కొనసాగించాలని,పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్‌మిల్ డ్రైవర్ల వేతనాలను పెంచాలన్నారు. కార్యక్రమంలో మేకపోతుల వీరబాబు, సుబ్బరావు, నాగరాజు, రాజు, నరేష్, శ్రీను,ప్రసాద్,బాలకృష్ణ, సీతారాములు, లింగయ్య, జానిపాషా, లక్ష్మీనారాయణ,వీరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రోజువారి మందులతో క్షయవ్యాధి నివారించవచ్చు

## – డిప్యూటి డిఎంహెచ్‌వో జయమనోరీ



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : రోజువారి మందులతో క్షయవ్యాధి నివారణ మరింత సులభతరమవుతుందని డిప్యూటి డిఎంహెచ్‌వో జయమనోరి అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని గోవిందాపురంలో నీక్షయ్‌శివర్ కార్యక్రమంలో భాగంగా క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరంలో ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, రాత్రివేళ్లలో జ్వరం,బరువు తగ్గడం, కళ్లలో రక్తజీరలు కనబడినట్లయితే క్షయవ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించు కోవాల న్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయినట్లయితే వెంటనే రోగికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. నిక్షయ్‌మిత్ర హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ మాట్లాడుతూ చికిత్స కాలంలో రోగి పోషకాహారం నిమిత్తం సొంత ఖర్చులతో రూ. 800 విలువగల కిట్‌ను చికిత్స పూర్తయ్యే వరకు అందించనున్నట్లు తెలిపారు. రోగి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే సంవత్సరానికి ఈ ప్రాంతంలో 15 మందికి వ్యాధి వ్యాప్తిచేసే అవకాశం ఉన్నందున ప్రజలు ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో హెన్‌హెచ్‌ఎం ప్రోగ్రామ్ అధికారి ఉమా,మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్,కమ్యూనిటీ హెల్త్ అధికారులు పద్మ,సుమిత్ర,మాజీ కౌన్సిలర్ సౌజన్య, పిహెచ్‌ఎన్ నూర్జహాన్,సూపర్‌వైజర్ పద్మ,ఎల్‌టీ రమేష్, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ,శ్రీనివాస్, లక్ష్మి, వరలక్ష్మి,వెంకన్న,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# లిఫ్ట్ బాధిత రైతులతో ఆర్డీవో సమావేశం

## – లిఫ్ట్‌కు 90 శాతం రైతులు పూర్తి వ్యతిరేకం

## – ఎకరానికి రూ.50 లక్షలు ఇవ్వాలని రైతుల డిమాండ్

చింతలపాలెం, మేజర్‌న్యూస్ : నూతనంగా నిర్మించ బోయే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం ద్వారా పైపులైన్ ద్వారా నష్టపోయే చింతలపాలెం బాధిత రైతులతో మండల కేంద్రంలో బుధవారం ఆర్డీవో శ్రీనివాసులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ చింతలపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో దాదాపు 24 ఎకరాలలో 80 నుంచి 90 మంది రైతుల పొలాలలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథ కం పైపులైన్ వేస్తున్నారని దానికి సంబంధించిన గెజిట్ పంపించామని,ఆ గెజిట్‌కు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. రైతుల



సమక్షంలో మరొకసారి సర్వే చేయిస్తామని,ఆ గెజిట్‌లో ఎవరైనా పేరు రాకుంటే వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. లిఫ్ట పైపులైన్ వెడల్పు 20 మీటర్లు ఉంటుందని, ఎటువంటి దారి లైటింగ్ ఏర్పాటు చేయడం జరగదని బాధిత రైతులకు తెలిపారు. అనంతరం బాధిత రైతులు తమ పొలంను ఈ లిఫ్టకు ఇవ్వమని తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా ఆర్డీవోకి దరకాస్తు చేసుకోగా వాటిపై అధికారుల దృష్టికి తీసుకవెళ్తామని ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. కాగా బాధిత రైతులు ఎకరానికి రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ వాసుదేవరావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సుందర మల్లేశ్వర్‌రెడ్డి, మేళ్లచెర్వు సిపిఎం కార్యదర్శి సైదులు,బిఆర్‌ఎస్ మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి మహత్యం,రైతులు హనిమిరెడ్డి, మౌలాలి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, సాలార్, మదర్‌సాబ్, రామారావు, బాధిత రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు, పెన్నుల పంపిణీ



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : సినీ హీరోలైన చిరంజీవి,పవన్‌కళ్యాణ్ పై గల అభిమానంతో వారి తల్లి అంజనాదేవి పుట్టినరోజు సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు సరికొప్పుల నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర్ర రామస్వామితో కలసి బుధవారం పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాల విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సినీ రంగంలో ఆ ఇద్దరు హీరోలు సమాజానికి అందించిన సేవలకు అభిమానిని కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో చల్లా ప్రభాకర్‌రెడ్డి, బట్టు మధు, కట్టా శ్రీనివాసరెడ్డి,గుండ్రెడ్డి సైదిరెడ్డి, గుండా సత్యనారాయణ, నీలా శ్రీనివాస్, బోనగిరి అంజయ్య, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిత్రం విశ్వనాథ్, బుద్ధారెడ్డి, కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు, శ్రీధర్, ప్రభాకర్, శ్రీను పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమ పథకాలు

## మాజీ జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్



కనగల్,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పరిపాలనలోనే సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మాజీ జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్లాక్ టవర్ సెంటర్ నందు బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంటు కేటీ ఆర్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించడం హేయమైన చర్య అన్నారు. మంత్రి హాయంలో గతం నుంచే అభివృద్ది జరగుతుందన్నారు. కనగల్ మండలంలోని ప్రతి రైతుకు రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ భరోసా తదితర సంక్షేమ పథకాలు అందాయన్నారు. రైతుల రుణమాఫీ 1600 మందికి పూర్తి అయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అందరి రైతులకు 2లక్షల రూణమాఫీ జరిగిందన్నారు. అధికారం కోల్పోయిన బీఆర్‌ఎస్ నాయకలు పిచ్చి మాటలు మాట్లాడుతూ షోయింగిల్ చేయడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ పరిపాలన కాలంలో ఇంటిలో కూర్చుని పథకాలను వారి కార్యకర్తలకే పథకాలు ఇచ్చారని నేడు కాంగ్రెస్ పాలనలో గ్రామ సభల ద్వార అర్హులకు మాత్రమే లబ్ది చేకురుంతున్నారు. కేటీఆర్ తన స్థాయికి మించి మాట్లాడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మండలంలోని ఏ గ్రామంలోనై సంక్షేమ పథకాలు అమలు తీరును వివరిస్తామన్నారు. కేటీఆర్ రాజీనామలు చేయడం మాకు కొత్త కాదు అన్నారు. మంత్రి పదవులనే లెక్క చేయలేదన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఆర్టీఏ సభ్యులు కూసుకుంట్ల రాజారెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోగు యాదయ్య,గోలి జగాల్‌రెడ్డి,భోగరి రాంబాబు, వేంరెడ్డి దిలీప్‌రె డ్డి,ముత్తయ్య,సత్తయ్య,పెద్దులు,మాచర్ల రాములు,ఓర్సు రవి, చెనగోని రమేష్,ఆవుల శంకర్,ప్రసాద్,శ్రవన్,కోటేష్,నర్సింహ్మ,శేఖర్ పాల్గొన్నారు.

# బెస్ట్ ఏఎన్ఎం అవార్డు అందుకున్న అనురాధ



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ మండల కేంద్రంలో వున్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న చింతపండు అనురాధ జిల్లా ఉత్తమ ఏఎన్ఎంగా ఎంపికయ్యారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతులమీదుగా ఈ అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు. కాగా ఏఎన్ఎం అనురాధ కాంగ్రెస్ ఏంఎల్‌సి తీన్మార్ మల్లన్నకు సోదరి కావడం విశేషం. అవార్డు పదానోత్సవంలో ఏంసిహెచ్‌హెడ్ డాక్టర్ మాతృ నాయక్ తదితరులు ఉన్నారు.

## వేణుగోపాల స్వామి, ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః ఫిబ్రవరి 25నుండి 28 వరకు మండలంలోని మహదేవపురం గ్రామంలో అక్కన్నమాదన్న దేవాలయంలో నిర్వహించబోయే రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి,ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తహసీల్దార్ శ్రీధర్ సమక్షంలో ఆలయ కమిటి చైర్మన్ కవాడపు శివారెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖ అధికారులు,గ్రామ పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బ్రహ్మోత్స వాలను అధికారులు,ఆలయ కమిటి సభ్యులు సమిష్ట కృషితో అన్ని విధాలుగా విజయవంతం చేయాలని అన్నారు.శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నాం కాబటి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున్నా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఎఈ నర్సింహ రెడ్డి, ధర్మకర్తలు దండెం ప్రభాకర్,కందాడి రవణమ్మ, జస్వంత్ సింగ్, దండెం రవీందర్, గాండ్ల నాగేష్,మునిగాల కొండల్,ఈఓ రుద్రం వెంకటేష్, మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్,గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ యూనిట్ ఏర్పాటు కొరకు స్థలపరిశీలన

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో మహిళాశక్తి పథకంలో భాగంగా సోలార్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలనను బుధవారం డిఆర్‌డిఓ వి.వి అప్పారావు పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపిడివో లావణ్య, పంచాయతీ కార్యదర్శి పద్మ,డిపిఎం ఐబి లక్ష్మీ నారాయణ,విద్యుత్ ఏఈ రాంప్రసాద్,ఏపిఎం స్వరూపరాణి,సిసి పరిమళ,ఆర్ఐ షరీఫ్,విఆర్ఏ శ్రీను,విఏవో సైదులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారికి ఆర్యవైశ్య సంఘం ఎప్పుడు తోడుగా ఉంటుంది

### కృష్ణమూర్తి కుటుంబానికి 1,30,000 చెక్కు అందజేత



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్న వారికి ఆర్యవైశ్య సంఘం ఎప్పుడూ తోడుగా ఉంటుందని ఆ సంఘం మోత్కూరు పట్టణ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య అన్నారు. ఇటీవలే మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన శామిశెట్టి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు నలుగురు మృతి చెందడంతో పాటు, మరికొందరు తీవ్రంగా గాయపడిన సంఘటనలో ఆ కుటుంబాన్ని మానవత దృక్పథంతో ఆదుకునేందుకు మొగుళ్ల పెల్లి సోమయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు విరాళంగా అందించిన రూ. లక్ష 31 వేలను బుధవారం కొండగడపలో కృష్ణమూర్తి కుటుంబ సభ్యుల సమక్షంలో కృష్ణమూర్తికి చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ కృష్ణమూర్తి కుటుంబం ఆపదలో ఉందని తెలియగానే ఆర్యవైశ్య సంఘ సభ్యులు, బంధు, మిత్రులు ఉదారంగా స్పందించి విరాళాలు ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సుదూరంలో ఉన్న బంధు మిత్రులు కూడా సహాయం చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారి బుక్క విశ్వనాథం, నాయకులు బుస్స శ్రీనివాస్, గౌరు శ్రీనివాస్, గౌరు సత్యనారాయణ, రాపాక శంకర్, అనంతుల అశోక్, రాజేంద్రప్రసాద్, శామిశెట్టి రమేష్, స్థానిక నాయకులు లెంకల వేణు, ఎర్రబెల్లి యాదయ్య, అంబటి విజయ్ కుమార్, అంబటి సోమయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత



మోత్కూర్, మేజర్‌న్యూస్ : క్రీడలతో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం లభిస్తుందని మోత్కూర్ ఎస్సై డి.నాగరాజు అన్నారు. బుధవారం మోత్కూర్ షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఇంటర్నల్ షటిల్ క్రీడా పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలు అన్ని వయస్సుల వారికి ఎంతో అవసరమని, మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి, ఆనందానికి దోహదపడుతాయన్నారు. క్రీడలనిర్వహణతో క్రీడాకారుల ప్రతిభ, స్ఫూర్తిని వెలికి తీయవచ్చు అన్నారు. వివిధ శాఖలలోని ఉద్యోగులు, వివిధ రంగాలలోని వ్యాపారులు, యువత, సామాజిక వేత్తలు ఒక క్లబ్‌గా ఏర్పడి నిత్యం తెల్లవారుజామున ఆట స్థలానికి వచ్చి ఆటలాడుతూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వెలిమినేటి జహంగీర్, క్లబ్ కార్యదర్శి మద్ది సోమేశ్వర్, కోశాధికారిబయ్యని నర్సింహా, గౌరవ సలహాదారులు కె.వెంకటే శ్వర్లు, క్రీడాకారులు, క్లబ్ సభ్యులు బరిగల రామచంద్రయ్య, లింగస్వామి, మర్రి అనిల్ కుమార్, పోచం సోమయ్య, అన్నెపు యాకు, ఘనగాని నర్సింహా, చొల్లేటి సోమేశ్, గంధమల్ల సుమన్, కాపర్తి సైమన్, మోత్కూర్ రమేష్, పల్లపు సాయి, అనబత్తుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ అభివృద్ధికి కృషి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో స్వయంగా మాట్లాడి ప్రత్యేక నిధులు మంజూరు చేయించనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య భవనంలో డిసిసి ఉపాధ్యక్షుడిగా పైళ్ల సోమిరెడ్డి నియామకమైన సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫోన్ కాల్ ద్వారా మంత్రి మాట్లాడారు. మోత్కూర్, గుండాల మధ్యలో ఉన్న బిక్కేరువాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 20 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి మారుమూల గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదన్నారు. డిసిసి ఉపాధ్యక్షునిగా నియామకమైన సోమిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని అభివృద్ధికి పాటుపడనునట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ మాట్లాడుతూ మండల, పట్టణ, గ్రామ శాఖల అనుమతి లేకుండా పార్టీలో చేర్చుకున్న వారికి గుర్తింపు ఉండదని, ఆ చేరిక చెల్లదని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్రెపాటి యుగంధర్, డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, ఎండి సమీర్, నర్సింహా, శ్రీరాములు, వీరస్వామి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సదస్సును విజయవంతం చేయండి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైద్రాబాద్‌లో జరిగే లక్షల డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సన్నాహక సదస్సు ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 31వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళీ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 12 గంటలకు లక్షల డప్పులు వేల గొంతులు నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాల సంయుక్త సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుకు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ, మండల నాయకులు తమ జిల్లా నియోజక వర్గ పరిధిలోని ప్రతి మండలము నుండి 50 నుండి 100 మందికి తగ్గకుండా వచ్చే విధంగా వాహనాలు సమకూర్చుకుని బాధ్యతాయుతంగా సూర్యాపేట చేరుకోవాలన్నారు. మీటింగ్‌కు వచ్చే ఏస్థాయి నాయకుడైన మీటింగ్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరి దగ్గర సంకలో డప్పు ఉండాలని కోరారు. ఉద్యమ సూత్రాన్ని ఎవరు ఎట్టి పరిస్థితుల్లో విస్మరించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరపంగి లింగస్వామి, మండల అధ్యక్షుడు కొంగల సతీష్, మండల అధికార ప్రతినిధి మొల్గూరి సునీల్, మండల ఉపాధ్యక్షులు బాష్పంగి బుచ్చిబాబు, కళాకారుల మండల అధ్యక్షుడు యాతాకుల రఘు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామికి సహస్ర నామార్చన సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. అమావాస్య సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామి వారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తెలుగు సీరియల్ నటిమనులు.

# గ్రంధాలయ భవనం మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌వంగవీటి రామారావు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ బాపూజీ గ్రంథాలయ భవనం పరమత్తుల పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు కోరారు. బుధవారం మరమ్మతు పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో జాప్యం లేకుండా చేయాలని స్థానిక గ్రంథాలయ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గ్రంధాల అధికారి బాలకోటమ్మ సిబ్బంది పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల సభకు

# ప్రతి మాదిగ సంకకు డప్పేసుకొని తరలి రావాలి

## - నల్ల చంద్ర స్వామి మాదిగ



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్‌లో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్‌తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఆలేరు మండలం కోలనుపాక గ్రామంలో ఎమ్మార్పిఎస్ - ఎంఎస్పీ ఆధ్వర్యంలో గ్రామ మాదిగ యువత పెద్దలతో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది. లక్ష డప్పులు వేల గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకొని మాదిగల శక్తిని ఈ ప్రపంచానికి చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఆలేరు మండల తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ మాదిగ, మాదిగల లాయర్స్ ఫెడరేషన్ గ్యార పోశెట్టి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మోత్కూరి ఐలయ్య, తిప్పరపు మల్లేష్ మాదిగ, కళా నేతల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాటేపాక శంకర్ మాదిగ, రాష్ట్ర నాయకుడు ఎర్ర సూర్యం మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, భూడిద జానీ మాదిగ, కొల్లూరి హరీష్ మాదిగ,పాలడుగు అంజి మాదిగ,ఇరిగి శ్రీనివాస్ మాదిగ, గంధమల్ల భుజంగరావు మాదిగ, తుడుం గణేష్ మాదిగ, మాదిగ కుల పెద్ద మనుషులు గంధమల్ల కిరణ్ మాదిగ, బొంకూరి దేవుని రాములు మాదిగ, వల్దేశి రమేష్ మాదిగ, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు గంధమల్ల నవీన్ కుమార్ మాదిగ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గంధమల్ల చరణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు గంధమల్ల అశోక్ మాదిగ, వల్దేశి మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధమల్ల నరేష్ మాదిగ, వీరేశం మాదిగ, కరుణాకర్ మాదిగ, నర్ర రమేష్ మాదిగ, జంగ రవి మాదిగ, యువ నాయకులు రమేష్ మాదిగ, ప్రవీణ్ మాదిగ, కార్తీక్ మాదిగ, మనోజ్ మాదిగ, భరత్ మాదిగ, శ్రీశాంత్ మాదిగ, బొడ్డు నవీన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీలో ప్రతిభ కలిగిన యువకులు

# స్థానిక పోలీసు స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

## మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కబడ్డీలో ప్రతిభ కలిగిన యువకులు స్థానిక పోలీసు స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలినీ మునుగోడు ఎస్సై ఇరుగు రవి మునుగోడు మండలం యువతకు పిలుపునిచ్చారు. బుదవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. కావున మునుగోడు మండలంలోని ప్రతి గ్రామంలోనీ కబడ్డీలో ప్రతిభ కలిగిన పది మంది క్రీడాకారులు పేర్లు మునుగోడు పోలీస్ స్టేషన్‌లో తేది ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం లోపు నమోదు చేసుకోవాలనీ కోరారు. ఈ కబడ్డీ పోటీలు మునుగోడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ క్రీడా వేదిక నందు జరుగుననీ పేర్కొన్నారు. ఆసక్తి గల కబడ్డీ క్రీడాకారులు 10 మంది టీం సభ్యులు అయి ఈ క్రింద పేర్కొనబడిన ఫోన్ నెంబర్ 8712667740, 8712670183లో సంప్రదించగలరు తెలిపారు.

# స్పెషాలిటీ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## గ్రామీణ ప్రాంత ప్రజలకు టెలి మెడిసిన్ సేవలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆర్ ఎక్స్‌పర్ట్ టెలిమెడిసిన్ హైదరాబాద్ సంస్థ వారు మాల్‌లోని వెంకటేశ్వర్ నగర్ శివ సాయి క్లినిక్‌లో స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న స్థానికులకు షుగర్, బీపీ పరీక్షలతో పాటు టెలిమెడిసిన్ ద్వారా హైదరాబాద్ కార్పొ రేట్ ఆసుపత్రులలో ఉండే సూపర్ స్పెషాలిటీ వైద్యులతో సంప్రదింపులు మరియు తగిన వైద్య సలహాలు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా టెలిమెడిసిన్ నిర్వాహ కులు మాట్లాడుతూ హైదరాబాదులోని కార్పొరేట్ స్థాయిలో గ్రామీణ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, ఆర్ ఎక్స్‌పర్ట్ సంస్థ సిబ్బంది రవిచంద్ర, విశ్వశాంత్ రెడ్డి, శ్రీహర్ష, చక్రవర్తి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. గుండె, ఊపిరితిత్తులు, జీర్ణకోశ వ్యాధులు, మోకాళ్ళ నెప్పులు, నరాల బలహీనత, చర్మ వ్యాధులు స్త్రీల వ్యాధులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రయాణ అలసట లేకుండా ఆర్ ఎక్స్‌పర్ట్ టెలిమెడిసిన్ ద్వారా తమ ఊరినుంచే ఉన్నత వైద్యులను సంప్రదించి తగిన వైద్య సలహాలు పొందవచ్చని, వివరాలకోసం 7993328841, 7993328842 నంబర్లను సంప్రదించవచ్చని వారు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

## ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి




నూతనకల్, మేజర్‌న్యూస్ : రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలు జరగకుండా కాపాడబడాలని స్థానిక ఏ ఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రోడ్డు భద్రత నియమాలపై, సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించి బైకులను నడపాలని, కారు, జీపు వంటి వాహనాలను నడిపేవారు సీటు బెల్టును కచ్చితంగా ధరించాలని, రోడ్డు నియమ నిబంధనలను అనుసరించి ప్రయాణించాలని అలాంటప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు ఎవరు గురి కావద్దని, మొబైల్‌లోని వాట్స్అప్‌లలో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, ప్రయాణికులు, పోలీస్ సిబ్బంది సాజిత్, వెంకటేష్, త్రివేణి, దామోదర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# భూసేకరణ కోసం రైతులతో సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి భూసేకరణ కోసం మండలంలోని వేపలసింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్డీవో శ్రీవాసులు రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంబీసీ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పైపులైన్ నిర్మాణం కోసం భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 30 మంది రైతులకు సంబంధించి10 ఎకరాలు భూసేకరణ చేయనున్నట్లు తెలిపారు. ఎత్తిపోతల పథకాల పైపులైన్ల నిర్మాణాల కోసం రైతులు మార్కెట్ ధరకు భూమిని అప్పగించాలని కోరారు. కాగా రైతులు ప్రైవేట్ మార్కెట్ ధర ప్రకారం ధర చెల్లించాలని కోరారు.దానిపై మరోసారి చర్చించా ద్దమని రైతులకు సూచించారు.కార్యక్రమంలో మండల తహసీల్దార్ నాగార్జునరెడ్డి,మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి,మాజీ ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి,కుందూరు శ్రీనివాసరెడ్డి,మల్లారెడ్డి రైతులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ మిషన్ పరివర్తన్

## యువతేజం కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలు

### నాంపల్లి సీఐ నవీన్ కుమార్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ - యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు గాను కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు నాంపల్లి సీఐ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల గ్రామీణ యువకులు తమ యొక్క టీం సభ్యుల పేర్ల జాబితాను సంబంధిత పోలీస్ స్టేషన్ లో తేది 02-02-2025 లోపు నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు. తేది 03-02-2025 నుంచి 09-02-2025 వరకు మండల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు ద్వితీయ బహుమతిగా 2500 రూపాయలు తృతీయ బహుమతిగా 1500 రూపాయలు బహుకరించబడును. మండల స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు తేది 10-02-2025 నుంచి 16-02-2025 వరకు డివిజన్, జిల్లా స్థాయిలో నిర్వహించనున్నారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రథమ బహుమతిగా 10000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 5000 రూపాయలు, తృతీయ బహుమతిగా 2500 రూపాయలు బహుకరించబడును. డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు జిల్లా స్థాయిలు పోటీలు నిర్వహించబడును.జిల్లా స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 25000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 15000 రూపాయలు, తృతీయ బహుమతిగా 10000 రూపాయలు బహుకరించబడును. కావున నాంపల్లి సర్కిల్ చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొనగలరని అన్నారు అదేవిధంగా చింతపల్లి మండలంలోని యువకులు అందరూ కబడ్డీ పోటీలో పాల్గొనాలని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య నాయకులు తెలిపారు.
ఫోటోరైటప్ : ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం (29ఎస్ఆర్‌పిటి01)

# మద్యపాన నిషేధంపై ర్యాలీ

చివ్వెంల, మేజర్‌న్యూస్ : మద్యం కారణంగా పచ్చని పల్లెల్లో పేదల ప్రాణాలు కోల్పోతున్నారని అందుకే గ్రామంలో మద్యనిషేధం చేపట్టాలని బెల్ట్‌షాపులు బంద్ చేయాలని బుధవారం ఆత్మకూర్(ఎస్) మండలం, ఏనుభాముల గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ప్రతి నెల ఏదో ఒక అనారోగ్యం కారణంగా మృత్యువాత పడుతున్నారని యూత్ నాయకుడు తగుళ్ల జనార్ధన్ యాదవ్ అన్నారు. మద్యనిషేధం అమలు చేయాలంటూ ఈనెల 9న గ్రామంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తీర్మానించినట్లు తెలిపారు. బెల్ట్‌షాపుల వారి కోరిక మేరకు ఈ నెల 31 వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఫిబ్రవరి 1 నుండి గ్రామంలో బెల్ట్‌షాపులు బంద్ చేయడమే కాక గ్రామంలో బెల్ట్‌షాపులు బంద్ చేయడమే కాక గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయనున్నట్లు తెలిపారు.

***<u>మద్య నిషేధంకు మండల జెఏసీ సంఘీభావం..</u>***

గ్రామంలో జరిగే మద్యనిషేధం ఉద్యమానికి మండల సామాజిక సేవా జెఏసీ సంఘీభావం తెలిపింది. గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో జెఏసీ చైర్మన్ భూపతి రాములు మాట్లాడుతూ మద్యం మహమ్మారి కారణంగా గ్రామాల్లో శాంతిభద్రతలకు ఆటంకం ఏర్పడి ఘర్షణలు పెరుగుతున్నాయన్నారు. ఇప్పటికే గట్టికల్, ఇస్తాళాపురం, పాతర్లపహాడ్ గ్రామాలలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలవుతుందని తెలిపారు. మద్యనిషేధం అమలు ఉన్న గ్రామాల్లో గొడవలు అనారోగ్యాలు సమసిపోయాయని ప్రజలు ఎవరి పనివారు చేసుకుంటూ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ఏనుభాముల గ్రామంలో మద్యపాన నిషేధం అమలుకు ముందుకొచ్చిన యువకులకు అభినందనలు తెలిపారు. ఫిబ్రవరి 1 నుండి బెల్ట్‌షాపులు బంద్ చేసి గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సీతారాములు, ఆంజనేయులు, నవీన్, సైదులు, నరేష్, శ్రీను, మహేష్, నాగరాజు, వంశీ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వరిలో డ్రం సీడర్, వెదజల్లే పద్ధతుల ద్వారా దిగుబడి పెరుగుతుంది



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : వరిలో డ్రం సీడర్, వెదజల్లే పద్ధతులతో అధిక దిగబడులు పొందవచ్చని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి నరేష్ తెలిపారు. బుధవారం మండలంలోని కుసుమవారిగూడెంలో ఐసిఏఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరిసాగుపై చేసే రైతులకు వరిలో డ్రం సీడర్, వెదజల్లే పద్ధతుల వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారిపై శిక్షణ కల్పించారు. అదేవిధంగా చీడపీడల సమస్య, నీటి యాజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డి నరేష్, ఎ కిరణ్, భారతీయ వరి పరిశోధన సంస్థ, రీసెర్చ్ అసోసియేట్ ఎస్ కవిరాజు, వ్యవసాయ విద్యార్థులు రైతులు లింగారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సైదులు, వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షులుగా మాధవరపు అనిల్ నియామకం

చివ్వెంల, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ (బిజెపి) మండల అధ్యక్షులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన తనను నియామకం చేసినట్లు మాధవరపు అనిల్ తెలిపారు. సూర్యాపేట జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో తన ఎన్నికను ప్రకటించారని అనిల్ వెల్లడించారు. గత 15 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేశానని, సామాన్య కుటుంబానికి చెందిన తనకు ఈ అవకాశం కల్పించిన సంకినేని, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో బిజెపి పార్టీని పటిష్టంగా తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో త్వరలో సమావేశాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. సూర్యాపేటలోని సంకినేని నివాసంలో మండల నాయకులతో కలిసి ఆయనను సన్మానించారు.

# రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందించాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందించాలని పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని బండమీది చందుపట్ల సబ్‌స్టేషన్ దగ్గర గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలేసి నిరాశతో చూస్తున్న రైతులకు కరెంట్ కోతలు పెడుతుంటే దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. రైతులు పెట్టుబడి పెట్టి ఆ పెట్టుబడి రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతులకు న్యాయమైన విద్యుత్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వీరబోయిన వెంకన్న, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి భాష్పం సునీల్, ఉప్పుల మల్లయ్య, అనంతుల ఎల్లయ్య, కొలకపాంగు వాసు, నల్లగొండ లింగయ్య, అభిమాళ్ల వెంకన్న, సిద్ధుల వెంకన్న, సిగ రవి తదితరులు పాల్గొన్నారు.
ఫోటోరైటప్ : మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి (29ఎస్ఆర్‌పిటి06)

# రైతులకు అందుబాటులో యూరియా

చివ్వెంల, మేజర్‌న్యూస్ : మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో యూరియా లభ్యత, రైతులకు సరఫరా గురించి మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. పిఏసిఎస్‌కి 40 యంటి యూరియా రావటం జరిగిందన్నారు. వికెపహాడ్, చందుపట్ల, తిరుమలగిరి పిఏసిఎస్‌లలో రైతులకు అందుబాటులో తగినంత యూరియా ఉందని తెలిపారు. రైతులు కూడా యూరియాను సీజన్ మొత్తానికి ఒకేసారి కొనుగోలు చేయకుండా యూరియా వేసే విడతల వారీగా కొనుగోలు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు వచ్చిన యూరియాను రైతులకు పంపిణీ చేయగానే తర్వాత రైతులకు సరఫరా చేయటానికి యూరియాను తెప్పించడం, యాసంగి సీజన్‌కు సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

### ఫిబ్రవరిన 2న

# ఏచర్ల ముత్యాలమ్మ దేవస్థానంలో బహిరంగ వేలం

చివ్వెంల, మేజర్‌న్యూస్ : మండలంలోని వల్లభాపురం (జగన్‌నాయక్ తండ)లోని ఏచర్ల ముత్యాలమ్మ దేవస్థానంలో ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు జాతర ఉన్నందున ఫిబ్రవరి 2న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బానోత్ నాగార్జున నాయక్, గౌరవ అధ్యక్షులు మొగదాల లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. దేవాలయంలో జరిగిన కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ బహిరంగ వేలం దేవస్థానం ఆవరణలో జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా ఆలయ కమిటి వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు 20వేలు, లడ్డు పులిహోర్‌కు 10వేలు, తలనీలాల సేకరణకు 20వేలు, పచ్చికొబ్బరి చిప్పలు సేకరణ 5వేలు, తలనీలాలు తీయుటకు నాయి బ్రాహ్మణులకు మాత్రమే 10వేలు, పూలు అమ్ముకునే హక్కు 5వేలు డిపాజిట్ చేయాలని వెల్లడించారు. వేలంపాటలో పాడిన వారు అదే రోజు సగం డబ్బులు చెల్లించాలని మిగతావి ఫిబ్రవరి 5న చెల్లించాలని చెప్పారు. వేలంపాడిన హక్కుదారులు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే వారిని తొలగించే హక్కు ఆలయ కమిటికి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తేజావత్ బాలాజీ, సింగారపు సైదులు, మర్రిప్రగడ సైదులు, మాద గుర్వమ్మ తదితరులు పాల్గొన్నారు.
ఫోటోరైటప్ : మాట్లాడుతున్న కమీషనర్ (29ఎస్ఆర్‌పిటి09)

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

## చెక్కులు పంపిణీ చేస్తున్న తహసిల్దార్ దశరథనాయక్

చండూర్, మేజర్‌న్యూస్ : చండూరు మండల కేంద్రంలోని 55 మంది కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దశరథనాయక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరి బాబు, నల్లగంటి మల్లేశం, భూతరాజు దశరథ, గుండూరి జనార్దన్, ఎం.డి.ముజ్జు, పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేష్, కారింగు రామూర్తి, భూతరాజు వేణు, బోడ వెంకటేశం, బెల్లంకొండ శేఖర్, ఇరిగి వెంకటేశం, చొప్పరి లింగయ్య, నాగరాజు, ఇరిగి చరణ్, ఖలీల్ పాల్గొన్నారు.

# జిల్లాలోని నాలుగు ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ

## రాష్ట్ర భూసేకరణ ఆర్ అండ్ ఆర్ కమీషనర్ మినయ్ కృష్ణారెడ్డి

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జిల్లాలోని నాలుగు కొత్త ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరము నందు ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన నాలుగు ఎత్తిపోతల పథకాలైన బెట్టతండ లిఫ్ట్ ఇరిగేషన్ పాలకీడు మండలం, రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం చింతలపాలెం మండలం, రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కోదాడ మండలం, ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ అనంతగిరి మండలం చెందిన నాలుగు ఎత్తిపోతల పథకాలు జిల్లాకు మంజూరు అయ్యాయని, వీటి ఏర్పాటు కొరకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని అలాగే ఇరిగేషన్ అధికారులు ఈ నాలుగు ఎత్తిపోతల పథకాల పనులు త్వరగా పూర్తి చేయవల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, ఇరిగేషన్ ఎస్సీ శివధర్మతేజ, సత్యనారాయణ, రామకిషోర్, డిఐఓ ప్రేమ్‌చంద్, భూసేకరణ విభాగం సూపర్ సీనియర్ అసిస్టెంట్ ఆకాష్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫిబ్రవరి 2న వరంగల్‌లో జరిగే

# బీసీ గర్జన సభను జయప్రదం చేయండి

## ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 2న వరంగల్‌లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బిసి గర్జన సభను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గాంధీనగర్‌లో బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60శాతంపై ఉన్న బిసిలు రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా, సిని రంగాలలో బిసిలు అణచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ శాతం ఉన్న అగ్రకులాలు పెత్తనం చెలాయిస్తూ బిసి ఓట్లను పావులుగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్ధాలు గడిచిన కానీ వెనుకబడిన వర్గాల జీవితంలో మార్పు లేదని అగ్రకుల పేద విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యుసి రిజర్వేషన్‌ను వర్తింపజేయడం వలన బీసి విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీను కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. బీసి ప్రధాని ఉండి కూడా బీసిలకు న్యాయం జరగడం లేదని వాపోయారు. బిసిలను ద్రోహం చేస్తున్న పార్టీల వైఖరిని ఎండగట్టి బిసిల రాజ్యాధికారమే లక్ష్యంగా చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. బిసి మహాగర్జనకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ మేధావులు, బీసీ సంఘాల నాయకులు హాజరవుతున్నారని పార్టీలకతీతంగా బీసీలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లింగస్వామి, చాంద్‌పాషా, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, గండమల్ల వెంకన్న, మామిడి శోభన్, జానకిరాములు, వల్లాల బుచ్చయ్య, సుమన్, విజయ్, కోటేష్, బూర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం కోదాడ ఆర్టీసీ డిపో లోజరిగిన కార్యక్రమంలో స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ జిలాని ముఖ్యఅతిథిగా విచ్చేసి రోడ్డు నియమాల పట్ల ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆర్టీసీలో సర్వీసులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పనిచేసిన డ్రైవర్లను కొనియాడారు. ఎక్కువ దూరం ప్రయాణించే డ్రైవర్లు మధ్యలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. సిగ్నల్స్ పట్ల, ఓవర్ టేకింగ్ డ్రైవింగ్ పట్ల జాగ్రత్తలు సూచించారు. రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, రాజేష్, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# సమర్థవంతమైన పాలనకు ప్రతి మున్సిపాలిటీకి అధికారిని నియమించాలి

## - పాశం భాస్కర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు ప్రతి మునిసిపాలిటీకి ప్రత్యేక అధికారి నియామకం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 మున్సిపాలిటీలకు పర్యవేక్షణ అధికారిగా ఒక్కరే ఉండడం వల్ల మునిసిపాలిటీల సమర్థవంతమైన పాలనకు ఆటంకం ఏర్పడుతుందని ప్రతి మున్సిపాలిటీకి ప్రత్యేక అవసరాలు ప్రత్యేక సవాళు ఉంటాయని అందువల్ల ఒక్కో మున్సిపాలిటీకి ఒక అధికారిని నియమించడం వల్ల పాలన నాణ్యత పెరుగుతుందని ప్రజల అవసరాలు సమర్థవంతంగా తీర్చడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో వేముల అశోక్, మాజీ భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా నాయకులు ఏలే చంద్రశేఖర్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పన్నల చంద్రశేఖర్,భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరామ్, భువనగిరి మాజీ కౌన్సిలర్లు జనగాం కవిత, బొర్ర రాకేష్, ఉదయగిరి విజయ్, ఉదరి లక్ష్మి, నల్ల మాస సుమా, జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్, భువనగిరి మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి, నర్సింహ రావు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకు చేయూత

## తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకు తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి 2,50,000 రూపాయలు చేయూతను అందిస్తున్నట్లు బుధవారం ఆ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల గౌడ సంఘం స్మశాన వాటికకు తన సొంత ఖర్చులతో మొరం పోయించడంతోపాటు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు చేయూతనిచ్చినందుకు గౌడ సంఘం సభ్యులు చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బూడిద మల్లయ్య గౌడ్, సభ్యులు బండపల్లి శ్రీనివాస్ గౌడ్,ముగుళ్ల శ్రీరాములు గౌడ్, బండపల్లి లింగయ్య గౌడ్, మొగుళ్ల వెంకన్న, బండపల్లి సాయిలు, బండపల్లి సాగర్ యాదగిరి, రమేష్, బండపల్లి శ్రీరాములు, బత్తిని నారాయణ, చంద్రయ్య, చందు, సోమయ్య, మహేష్, బుల్లేష్, సంపత్, మహేష్, ఉపేందర్, సైదులు, వాసు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలి



భువనగిరి, మేజర్‌న్యూస్ : తొలి దశ తెలంగాణా ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పోరాడిన మహోన్నత వ్యక్తి తెలంగాణమే శ్వాస, ద్యాసగా జీవించిన మహానుభావుడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన పోరాటయోధుడు పెద్దలు కీర్తిశేషులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జ్ఞాపకార్థం భువనగిరి పట్టణంలోని ముఖ్య కూడలిలో వారియొక్క కాంశ్య విగ్రహాన్ని అధికారికంగా ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడినారు. తొలి దశ ఉద్యమకారుడు అని, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అని అన్నారు. ఆయన విగ్రహం ఏర్పాటులో తాము తుదివరపు పోరాడు తామని, సాధిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్,కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య,ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం, గౌరవ అధ్యక్షులు వంగరి బాల నరసయ్య రామకృష్ణంరాజు, యువజన విభాగం అధ్యక్షులు బింగి భరత్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ సంఘం డైరీ ఆవిష్కరణ



కోదాడ, మేజర్‌న్యూస్ : వెటర్నరీ ఉద్యోగులంతా కష్టపడి పనిచేసి పశుసంవర్ధశాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు పి.పెంటయ్యతో కలిసి నాన్ గెజిటెడ్ వెటర్నరీ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరం డైరీని జిల్లా సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెటర్నరీ ఉద్యోగుల కృషితోనే రాష్ట్రంలోనే సూర్యపేట జిల్లాకు పశుసంవర్ధక శాఖలో మంచి గుర్తింపు వచ్చిందని ఉద్యోగుల సేవలను కొనియాడారు. వెటర్నరీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు వెంకటేశ్వరరావు, కార్యదర్శి శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు, కోదాడ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిరంజీవి, రవికుమార్, మధు, సురేంద్ర, శ్రీనివాస్, మురళి, శేషగిరిరావు, సాయి కృష్ణ, శ్రీనివాసరెడ్డి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# యాకయ్య మృతి పట్ల సంతాపం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కారుపోతుల వెంకన్న తండ్రి యాకయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందడంతో ఆయన మృతదేహంపై కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# పిఆర్ఆర్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అందించబోతున్న స్టడీ మెటీరియల్ బుధవారం రాజ్ భవన్‌లో పంచాయతీరాజ్ శాఖా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ అందించే మెటీరియల్‌తో పాటు పిఆర్ఆర్ ఫౌండేషన్ వారు అందిస్తున్న లాస్ట్ మినిట్ రివిజన్ బుక్‌గా ఎగ్జామ్ మెటీరియల్ అందించడం అభినందనీయమని ఆమె అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి ఆలోచన చేయడం చాలా సంతోషకరమని భవిష్యత్తులో విద్యతోపాటు సామాజిక అంశాల పైన మరెన్నో కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులను చైతన్య చేయాలని సందర్భంగా ఆమె అన్నారు. విద్యార్థులు మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు. ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించి మన జీవితాన్ని సరైన మార్గంలో నిలబెట్టుకునే అవకాశం ఉంటుందని దానికి పిఆర్ఆర్ ఫౌండేషన్ లాంటివారు విద్యార్థులకు చేయూతను అందించడం కూడా అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో వారు మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ సోమ జ్యోతి, చేల్లం వెంకటేష్, యం.శివాని తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ది మొసలి కన్నీరే

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : 10 ఏళ్ళు రైతులను నట్టేట ముంచి నల్లగొండ లో రైతు దీక్ష అని చెప్పి కేటీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కార్చుతున్నాడు.దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఉదయం సముద్రం ప్రాజెక్ట్ ను నిర్లక్ష్యం చేసిన ఘనత మీది.ఇప్పుడు రైతుల కోసం మంత్రులు దానిని నిర్మాణం పూర్తి చేసినందుకు రైతు ధర్నా చేస్తున్నావా అని ప్రశ్నించారు. అదేవిధంగా ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్ట్‌ను 10 ఏళ్లుగా పట్టించుకోలేదన్నారు. కేటీఆర్ పై ఉన్న ఈ రేస్ కార్ కేసులను తప్పుదోవ పట్టించేందుకు రైతులను అడ్డుపెట్టుకొని దొంగ దీక్షలు చేపడుతున్నారన్నారు. గతంలో తెలంగాణ సెంటిమెంటును అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చారన్నారు. పోరాటాల కిల్ల నల్లగొండ జిల్లాలో 12 సీట్లలో 11 సీట్లు గెలిచిన మా నాయకుల పై భూమికి జానెడు లేని అతను మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. మా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా మంత్రివర్యులు సుమారు 27 రోజులలోనే రైతుల కోసం 21వేయి లక్షల కోట్లతో 25 లక్షల మందికి రుణమాఫీ చేసినందుకు రైతు దీక్ష చేస్తున్నావా అన్నారు. నిజమైనా రైతులకు రైతుభరోసా ఇస్తుంటే, రైతులతో పాటు రైతుకులీలకు సంవత్సరంనికి 12 వేలు ఇస్తుంటే అది చూసి ఓర్వలేక రైతు ధర్నా చేస్తున్నావా అన్నారు. గతంలో మీ నాన్న రైతులకు ఉచిత యూరియా ఇస్తా అని చెప్పి మాట నిలపెట్టుకోలేదు మీ నాన్న దగ్గరకు వెళ్లి ధర్నా చేస్తావా అని అడిగారు. మా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే. మీరు పది ఏళ్లలో ఇవ్వని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇస్తుంటే ఓర్వలేక పిచ్చి వేషాలు వేస్తున్నారని అన్నారు. మీరు ఇలాంటి వేషాలు ఇంకా కొనసాగిస్తే ప్రజలు మిమ్మల్ని గ్రామాల్లోనికి రానివ్వరని వచ్చే స్థానిక సంస్థలలో ప్రజలు తిప్పి కొడతారని అన్నారు. మా నాయకుడు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆ ప్రాంతా అభివృద్ధి కోసం పాటుపడుతుంటే చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. మళ్ళీ మీరు నల్లగొండకు వస్తే ప్రజలు బుద్ధిచెపుతారని అన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్

# జిల్లా ఉపాధ్యక్షులుగా ఎర్రోజు యజ్ఞమాచారి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కుటుంబ భరోసాకు ప్రతి ఒక్క ఫోటో వీడియో గ్రాఫర్స్ సభ్యులు పాలుపంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి పిలుపునిచ్చారు. చౌటుప్పల మండల కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్లో మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు తొర్రునూరి సాయిలు అధ్యక్షతన వహించారు. ఇటీవల జనవరి 19వ తేదీన జరిగిన జిల్లా సమావేశంలో నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ నూతన కార్యవర్గంలో చౌటుప్పల మండల కేంద్రానికి చెందిన ఎర్రోజు యజ్ఞమాచారిని జిల్లా ఉపాధ్యక్షులుగా, సహాయ కార్యదర్శిగా కాటంరాజు, సలహాదారులుగా విశ్వనాథుల చంద్రశేఖర్ లను నియమించారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులందరూ కలిసి వారి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. నూతనంగా నియమించబడిన యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఫోటో వీడియో గ్రాఫర్స్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన సమస్య పరిష్కారానికై ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. వారి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు తంబరేణి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి, కోశాధికారి వనం ఋషి తదితర ఫోటో వీడియో గ్రాఫర్స్ సభ్యులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు నిండుగా.. బక్కహేమ్లా తండాలో పండుగ

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందడంతో ఆనందంలో గిరిజనులు పాలాభిషేకాలతో పండుగ

నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు అందిస్తున్న ఆత్మీయ భరోసా పథకంకు ఎంపికైన లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలో తమ నగదు జమ కావడంతో బుధవారం మండల పరిధిలోని బక్కహేమ్లా తండా గిరిజనులు, కాంగ్రెస్ నాయకులు ఆనందంతో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించి పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే హరిజన గిరిజనులు, బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మండలంలోని బక్కహేమ్లా తండా గ్రామపంచాయతీ గిరిజన వాసుల కళ్ళలో ఆనందం నింపడానికి బక్క హేమల తండా గ్రామపంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ప్రత్యేక చొరవ తీసుకోవడం వలన మా కల సాకారమైందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు పాతులోతు దామోదర్ నాయక్, గుగులోతు వీరన్న నాయక్, సాయి, మూడ్ రవి నాయక్, కె.బాణ్య నాయక్, వెంకన్న,జి వెంకన్న, డి.మహేష్, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజల పాలిట శాపంగా మారిన ఆదాని సిమెంట్ పరిశ్రమ

## – 17 అత్యంత కాలుష్య పరిశ్రమలలో సిమెంట్ పరిశ్రమ ఒకటి

## – సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు



పాలకవీడు, మేజర్‌న్యూస్ ః సిమెంట్ పరిశ్రమ యొక్క కాలుష్య కారకాలు గాలి, నీరు, భూమిపై ప్రతికూల ప్రభావాలను ఉత్పత్తి చేస్తాయి. సిమెంట్ పరిశ్రమ అనేక పర్యావరణ కాలుష్య సమస్యలకు కారణమవుతోంది. భారతదేశంలో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జాబితా చేసిన 17 అత్యంత కాలుష్య పరిశ్రమలలో సిమెంట్ పరిశ్రమ ఒకటి.సిమెంట్ ప్లాంట్ల చుట్టూ ఉన్న ప్రాంతాలలో జరిగిన జియో ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ ప్రకారం ఓవర్‌బర్డెన్ మెటిరియల్ డంపింగ్, దుమ్ము కాలుష్యం, సున్నపురాయి తవ్వకం, సిమెంట్ తయారీ యొక్క వివిధ దశలు గాలి, నీరు, భూమి,వృక్ష సంపదపై ప్రమాదకర పర్యావరణ మానసిక ప్రభావాలను కలిగిస్తాయి. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని గణేష్‌పహడ్ గ్రామంలోని ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ నుండి విడుదలయ్యే కాలుష్యం సూర్యాపేట జిల్లా ప్రజలకు శాపంగా మారింది. ఈ ఫ్యాక్టరీ నుండి విడుదలయ్యే విషపూరిత పొగ,బూడిద,ధుమ్ము ఇతర వ్యర్థాలతో ఈ ప్రాంత ప్రజలు కాలుష్యపు కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని శూన్యపహడ్, మహంకాళీగూడెం, రావిపాడ్, జాన్‌హడ్ గ్రామాలతో పాటు జాన్‌పహడ్ దర్గా పరిసర ప్రాంతాల ప్రజలకు శాపంలా మారిందని ప్రజలు వాపోతున్నారు. పరిశ్రమ నుండి వచ్చే కాలుష్యంతో పాటు భారీ వాహనాల రాకపోకల వలన ఏర్పడే సిమెంట్ ధుమ్ముతో పంట పొలాలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్నాసిమెంట్ పరిశ్రమ నల్లగొండ జిల్లా కింద ఉన్న పక్కనే ఉన్న సూర్యాపేట జిల్లా కింద ఉన్న గ్రామాలకు మాత్రం పెన్నా సిమెంట్ పరిశ్రమ గ్రామాల డెవలప్‌మెంట్ నిధులు కేటాయించకపోవడంతో ఫ్యాక్టరీ నుండి వెలువడే కాలుష్యం ధుమ్ము ధూళితో తమ ప్రాంతాలు నష్టపోతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనికి తోడు గత కొంతకాలంగా చిమ్నీ నుండి వె లువడే పొగతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి అన్నారు. తాజాగా పెన్నా సిమెంట్ పరిశ్రమను ఆదానీ గ్రూప్ అనుబంధ సంస్థ కొనుగోలు చేసింది. ఇప్పటికైనా పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీ పరిసర గ్రామాలైన సూర్యాపేట జిల్లా గ్రామాలకు విలేజ్ డెవలప్‌మెంట్ నిధులు కేటాయించి పరిశ్రమల ద్వారా సేవలదించాలని స్థానికులు కోరుతున్నారు.గత కొంత కాలంగా వెలువడే పొగపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.